




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 2 ఆగస్టు 2025 పేజీలు 11


# ప్రజా పాలనలో సంక్షేమానికి పెద్దపీట

- కంటోన్మెంట్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ఈ మాసంలోనే డబుల్ ఇండ్లను అందజేస్తాం : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో, ఆగస్టు 1: తెలంగాణాలో అందరి ఆశీర్వాదంతో ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తు వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో ప్రతి కుటుంబంలో ఆనందోత్సవాలు వెలువెత్తుతున్నాయని రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి హైదరాబాద్ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని లీ ప్యాలెస్లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు మంత్రి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్తగా పెళ్లి అయి రేషన్ కార్డులు పొందలేని పరిస్థితి ఉండేదని, అంతేకాకుండా కొత్తగా ఇంట్లో పుట్టిన పిల్లలకు కూడా రేషన్ కారులు పేరు ఎక్కించలేని పరిసితులతో ప్రజలు ఎన్నో అవస్థలు పడేవారని అన్నారు. కానీ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులు అందజేయడమే కాకుండా అర్హులందరి పేర్లు కార్డులో నమోదు చేసుకొని అందజేస్తున్నామని తెలిపారు. ఆషాఢ మాస బోనాలు పండగ జరిగిందని ఇప్పుడు శ్రావణ మాస రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గత నెలల్లో రైతు భరోసా పండగైందని ఇందిరమ్మ ఇళ్ల పండగ జరిగిందని వెల్లడించారు. శ్రావణ మాసంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా లబ్ధిదారులకు ఇస్తామని తెలిపారు. అయితే అర్హత ఉండి రేషన్ కార్డులు రానివారు దరఖాస్తు చేసుకున్నట్లయితే అధికారులు పరిశీలించి దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడు కావాలనుకున్న అప్పుడు పేర్లు యాడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో

మిగతా 2లో

### శరవేగంగా సున్నం చెరువు

# అభివృద్ధి పనులు

- పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- చెరువు అభివృద్దే లక్ష్యం : కార్పొరేటర్ సబిహాబేగం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు అభివృద్ధి పనులు సరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా హైడ్రా కమిసనర్ రంగనాథ్, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌లతో కలిసి రంగనాథ్ సున్నం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. చెరువులో జరగుతున్న పూడికతీత, ప్రహరీ గోడ నిర్మాణం, పచ్చదనం, వాకింగ్ ట్రాక్ తదితర పనుల పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సున్నం చెరువును ప్రజల వినోదానికి మరియు పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నేరాల నిరోధకతకు దోహదం

## రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నేరాల నిరోధకతకు గుర్తింపుకు దోహదపడుతున్నా యని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ప్రశంసించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుంట్లూరు వద్ద మదర్ డెయిరీ ప్రాంతాన్ని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ పాల్గొని వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో కలిసి కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ,స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, పెట్రో కార్లు, బ్లూ కోల్ట్స్ పర్యవేక్షణ, ఆకస్మిక వాహన తనిఖీలు, మహిళా పోలీస్ సిబ్బంది సైకిల్ పెట్రోలింగ్ కార్యక్రమం వంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలపై ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా డయల్ 100 అత్యవసర సేవలు, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 ,లోన్ యాప్ మోసాలు, మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాలు, మహిళా భద్రతా చర్యలు,చైన్ స్నాచింగ్, మొబైల్ దొంగతనాల నివారణ, సైబర్ మోసాల అవగాహన, రోడ్డు భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రజలకు సిపి అవగాహన కల్పించారు. అనంతరం కోలన్ శివరెడ్డి నగర్‌లోని సీనియర్ సిటిజన్ బురగడ్డ అనంతాచార్యులు నివాసాన్ని సందర్శించి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. సీనియర్ సిటిజన్ల పట్ల పోలీసులు చూపిస్తున్న శ్రద్ధను ఆయన అభినందించారు. హయత్‌నగర్ పోలీసులు చేపడుతున్న సైకిల్ పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ పర్యవేక్షణ, ఆకస్మిక వాహన తనిఖీలు వంటి అంశాలు సిపి ప్రవేశంసించారు.



# కేరళ నర్సుల అరెస్టు దుర్మార్గం

**● మతం పేరుతో చీలికలు తేవడం సరికాదు, ● ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రరావు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కేరళకు చెందిన ఇద్దరు క్రిస్టియన్ నన్స్‌ను ఛత్తీస్‌గఢ్‌లో మతమార్పిడి, మనుషుల అక్రమ రవాణా అనే అసత్య ఆరోపణలతో అరెస్టు చేయడం దారుణమని అఖిలభారత బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త, ఏపీ మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ–ఆరెస్సెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు తమ హిందుత్వ ఎజెండాను ముందు కు తీసుకెళ్లేందుకు తమ అనుబంధ సంస్థలైన బజరంగ్ దళ్ లాంటివాటితో ఇలా దాడులు చేయిస్తున్నాయని మండిపడ్డారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, బహుజన ఉద్యమంపైన, మానవత్వం, సేవాభావాలపై జరిగిన దాడి అని ఆయన అభివర్ణించారు. కేరళకు చెందిన వందనా ఫ్రాన్సిస్, ప్రీతిమేరి అనే ఇద్దరు నన్స్ ఛత్తీస్‌గఢ్ వెళ్లి అక్కడ ముగ్గురు యువతులను ఆగ్రాలో నర్సులుగా పనిచేసేందుకు తీసుకెళ్దామని ప్రయత్నించారు. రైల్వేస్టేషన్ లో ఉండగా వారిని, వారికి సాయం చేసినందుకు మాండవి అనే యువతిని ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారు. వారిపై బలవంతంపు మతమార్పిడులు, మనుషుల అక్రమ రవాణా సెక్షన్ల కింద కేసులు పెట్టారు. అయితే, కోర్టు మాత్రం అసలు వాళ్లు మనుషుల అక్రమ రవాణా చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని, వారి అరెస్టు అక్రమమంటూ కేసు కొట్టేసింది. బజరంగ్ దళ్ కార్యకర్తల ఫిర్యాదుతో నన్స్ మీద ఈ కేసు నమోదైంది. అసలు ఆ నన్స్ ఇద్దరూ నేరస్తులు కారు, బహుజన సమాజానికి సేవ చేస్తున్నవాళ్లు. విద్య,ఆరోగ్యం, ప్రేమతో పేదలకు, అణగారిన వర్గాలకు తోడుగా నిలుస్తున్నవాళ్లను లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గం. దళిత, ఆదివాసీ, మైనారిటీ సమాజాలను అణచివేయడానికి జరుగుతున్న ప్రయత్నం. మన రాజ్యాంగం మత స్వేచ్ఛను, వ్యక్తిగత హక్కులను గౌరవిస్తుంది. కానీ ఈ ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలను పక్కన పెట్టి, ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెడుతున్నాయి. బహుజన సమాజం ఎప్పుడూ శాంతి, సేవ, సమానత్వం కోసం పోరాడింది. మతం పేరుతో చీలికలు తేవడం కాదు... ఐక్యత, న్యాయం కోసం నిలబడడమే మా ధర్మం. ఈ అరెస్టులు న్యాయపరంగా, నైతికంగా తప్పు. విచారణ లేకుండా, ఆధారాలు లేకుండా ఇలా చేయడం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుంది. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. సేవ చేస్తున్నవాళ్లను అణచివేయకుండా రక్షించాలి. బహుజన సమాజం ఈ దాడులను తిప్పికొడుతుంది. ఈ కుట్రలపై మౌనంగా ఉండబోదు.. పోరాటం చేస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# పొగత్రాగని వారికి క్యాన్సర్ ప్రమాదం

**● అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం ● డా. జ్యోత్స్న, (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్,)**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణమైనది, మరణాలకు దారితీసే ప్రధాన క్యాన్సర్లలో ఒకటి. ప్రతి సంవత్సరం మిలియన్ల మందికి ఇది నిర్ధారణ అవుతోంది. చికిత్స పద్ధతుల అభివృద్ధి జరిగినా, బాధితులను రక్షించడంలో తొందరగా గుర్తించడం ఎంతో కీలకం. అయితే ప్రజల్లో అవగాహన పెంచడమే కాక, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంపై ఆరోగ్యకర జీవనశైలిపై దృష్టి పెట్టడం ముఖ్య లక్ష్యం.

ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటే ఏమిటి? ఉపిరితిత్తు ల్లో నియంత్రణ లేకుండా పెరిగే కణాలు క్యాన్సర్‌గా మారతాయి. ఇవి కణితులుగా మారి ఊపిరితిత్తు ల పనితీరును దెబ్బతీస్తాయి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించగలవు. ఇది ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించబడుతుంది: నాన్–స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్: ఇది సుమారు 85% కేసుల్లో కనిపిస్తుంది.

**స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్: వేగంగా వ్యాప్తి చెందే తీవ్రమైన రూపం.** ఎవరికెవరికీ ప్రమాదం ఎక్కువ? ధూమపానం ముఖ్య కారణమైనా, ఇది పొగ త్రాగని వారిని కూడా ప్రభావితం చేయొచ్చు. ఇతర ప్రమాదకర కారకాలు: పాసివ్ స్మోక్ (ఇతరుల పొగను తీసుకోవడం)వాయు కాలుష్యం రాడాన్ గ్యాస్ లేదా అస్బెస్టాస్‌కు గురికావడం కుటుంబంలో క్యాన్సర్ ఉండడం విషపూరిత రసాయనాల పొగతాగడాన్ని ఎప్పుడు ఆపినా,



ప్రమాదం తగ్గే అవకాశముంది.

**లక్షణాలు ముందస్తుగా గుర్తించడం ముఖ్యం ..** అనేక సందర్భాల్లో ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. కానీ కొన్ని లక్షణాలను గమనించటం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చు: నిరంతరంగా వచ్చే దగ్గు, దగ్గులో రక్తం రావడం, ఊపిరాడకపోవడం, ఛాతీ నొప్పి,అనుకోకుండా బరువు తగ్గడం, అలసట, గొంతు మారడం ఈ లక్షణాలేమైనా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించండి. **జాగ్రత్తలు %–% ముందస్తుగా నివారణకు మార్గాలు..** పొగ తాగడాన్ని మానేయండి %–% ఇది ప్రమాదాన్ని తగ్గించడానికి అత్యంత ప్రభావవంతమైన పద్ధతి, పాసివ్ స్మోక్‌కు దూరంగా ఉండండి ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, తక్కువ డోస్ సిటి స్కాన్ ద్వారా స్క్రీనింగ్ %–% ముఖ్యంగా 55–80 ఏళ్ల వయస్సు కలిగి, పొగతాగే వారికి, రసాయనాలూ, ధూళికణాల మధ్య పని చేసే వారు రక్షణ చర్యలు తీసుకోవాలి చికిత్సలు ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స రకాలు వ్యాధి దశ, రకాన్ని బట్టి మారవచ్చు. శస్త్రచికిత్స (సర్జరీ): క్యాన్సర్ ఉన్న భాగాన్ని తీసేయడం కీమోథెరపీ: క్యాన్సర్ కణాలను నశింపజేసే మందులు, రేడియేషన్ థెరపీ: ప్రత్యేక ప్రాంతంలో క్యాన్సర్ కణాలను నాశనం చేయడం టార్గెటెడ్ థెరపీ: నిర్దిష్ట జన్యు మార్పులను లక్ష్యంగా చేసుకునే మందులుఇమ్యూనోథెరపీ: రోగ నిరోధక వ్యవస్థను ఉత్తేజ పరిచి క్యాన్సర్‌పై పోరాడేలా చేయడం కాంబినేషన్ థెరపీ: పై చికిత్సల మిశ్రమం ప్యాలియేటివ్ కేర్:బాధను తగ్గించి జీవననాణ్యత ను మెరుగుపరచడం ప్రతీ వ్యాధికి ఒకే విధమైన చికిత్స ఉండదు. కాబట్టి వైద్యుల సలహాతో మీకు సరిపడే విధంగా నిర్ణయం తీసుకోవాలి. కొత్త ప్రయోగాత్మక చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయి. మీ కుటుంబ సభ్యులకు పొగతాగడాన్ని మానమని ప్రోత్సహించండి అవగాహన కార్యక్రమాలను, పరిశోధనలను మద్దతించండి ముగింపు ఊపిరితిత్తుల క్యాన్సర్ కేవలం పొగ తాగే వారికే పరిమితమైనది కాదు. ఎవరినైనా ప్రభావితం చేయగలదు. కాబట్టి అవగాహన, ముందస్తు స్క్రీనింగ్,నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడటం మన బాధ్యత. ఈ ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం నాడు %–% మనం కలసి ఊపిరి పీల్చే హక్కును నిలబెట్టుకుందాం.

## నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వారికి ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 28 మంది పోలీసు అధికారులకు గురువారం ఘనంగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం పదవి విరమణ పొందిన వారిలో ఎస్.బి.లో విధులు నిర్వహిస్తున్న ఏ.సి.పి.వేంకటేశ్వర్‌రావు,నలుగురు ఎస్.ఐ.లు,21 మంది ఏ.ఎస్.ఐ.లు,ఇద్దరు హెచ్.సి.లు ఉన్నారు. వీరందరికి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తరపున జాయింట్ సి.పి.పరిమళ హానా నూతన్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవి విరమణ పొందిన వారికి ఘనంగా సత్కరించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు,రిటైర్‌మెంట్ తర్వాత వారందరికి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని,మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆమె ఆకాంక్షించారు. పోలీసు శాఖలో వారికి అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారని,పోలీసు శాఖకు వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.శ్రీనివాస్,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్‌రెడ్డితోపాటు సంఘం సభ్యులు, పదవి విరమణ పొందిన అధికార,సిబ్బంది కుటుంబీకులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో సంక్షేమానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి :** హుజురాబాద్, నాగార్జున సాగర్ లాంటి ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రేషన్ కార్డులు వచ్చేవని, హైదరాబాద్ నగరంలో కొత్తగా 55వేల రేషన్ కార్డులు ఇస్తున్నామని, మొన్నటిదాకా దొడ్డు బియ్యం తినలేక తిరిగి అమ్ముకునే పరిస్థితి ఉండేదని.. కానీ ఇప్పుడు ప్రతి వ్యక్తికి 6కిలోల సన్న బియ్యం తీసుకొని హాయిగా వండుకొని భోజనం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. పెద్దలకు ధనవంతులకు పరిమితమైన సన్న బియ్యం పేదలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, కంటోన్మెంట్ లో ఉపాధి ఉంటే కొల్లూరులో ఇల్లు ఉన్నాయి.. అది ఎలా సాధ్యమైందని, ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడే ఇల్లు ఉండాలనేది తమ ప్రభుత్వ పాలసీ అన్నారు. ఆర్టీసీ లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, 200 కోట్ల మంది 6800 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారని, అధేవిదంగా 200యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి కుటుంబానికి ఇస్తున్నామని, ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో 1150కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని,4220 మంది కొత్త రేషన్ కార్డులో పేర్లు నమోదు అయ్యాయని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డులు 33వేల971 నుండి 35వేల 121 కి పెరిగాయని, లబ్దిదారుల సంఖ్య 1లక్ష 1162 నుండి1లక్ష 19వేల080కి పెరిగిందని, ఇంకా 4664 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 702మంది సభ్యుల వివరాలు విచారణ చేయాల్సి ఉందని, జిల్లాలో 6లక్షల39వేల451నుండి 6,94,829 లక్షలకు రేషన్ కార్డులు పెరిగాయని, ఇంకా లక్ష రేషన్ కార్డుల వివరాలు పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కలెక్టర్ దాసరి హరిచందన, కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబర్ నర్మద, కార్పొరేటర్ కొంతం దీపిక, బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### పర్యాటక కేంద్రంగా ఆకర్షిస్తున్న దుర్గం చెరువు....

# ఆత్మహత్యలకు నిలయంగా మారింది

**అల్వాల్‌లో అదృశ్యమైన వ్యక్తి ...దుర్గం చెరువులో మృతదేహం లభ్యం**



మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రధాన పర్యాటక కేంద్రంగా మారిన దుర్గం చెరువు దుర్గం చెరువు ఆత్మహత్యలకు నిలయంగా మారుతోంది.. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి కేంద్రంగా ఆత్మహత్యలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.. గత నెల రోజుల వ్యవధిలో దుర్గం చెరువులో దూకి ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సందర్శకులతో పాటు చావు కోసం పార్కులకు వస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు ప్రాణాలు తీసుకోగా.. తాజాగా మరొకరు బలవన్మరణానికి పాల్పడ్డాడు . అల్వాల్ తిరుమలగిరికి చెందిన వ్యాపారవేత్త చంద్రేశ్ జైన్ (34) కనిపించడం లేదని గురువారం కుటుంబసభ్యులు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే.. జైన్ మృతదేహం శుక్రవారం ఉదయం దుర్గం చెరువులో తేలుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మాదాపూర్ పోలీసులు.. మృతదేహాన్ని వెలికి తీసి.. చంద్రేష్ జైన్ గా గుర్తించారు.. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి చనిపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తీవ్రమవడంతో చంద్రేష్ జైన్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ మాతే గోమాతా...!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ మాతే గోమాతా – పుస్తకావిష్కరణ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది. డా. వెంకట క్రిష్ణారెడ్డి నవయుగ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగింది. శశికళ నానాబాల బూర్గుల మధు సూధన్ ఎన్.చంద్ర శేఖర్ శ్రీనివాస శర్మ ఎం. సత్య నారాయణ బింగి నరేందర్ గౌడ్ అతిధులుగా పాల్గొన్నారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్

# జలమండలి గుర్తింపు సంఘాల ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించాలి

**▶▶ కాంగ్రెస్ అనుబంధ మూడు జలమండలి యూనియన్ల ఐక్యత చారిత్రకం ▶▶ ఉద్యోగ, కార్మికుల సంక్షేమం కోసం కలసికట్టుగా పని చేయాలి ▶▶ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా కార్మికుల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ అనుబంధ మూడు జలమండలి యూనియన్ ల ఐక్యత చారిత్రకం అని, ఉద్యోగ, కార్మికుల సంక్షేమం మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పని చేయాలనీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కోరారు. కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు మేరకు మధుయాష్కి గౌడ్ అధ్యక్షతన, హైదర్ గూడా, ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం కాంగ్రెస్ అనుబంధ సంఘాలు మూడు జలమండలి యూనియన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, టీ.పి.సి.సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, యూనియన్ అధ్యక్షులు సి. సతీష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హైదరాబాద్ వాటర్ వర్క్స్ %ఁ% సేవరేజ్ కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు తెలంగాణ వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కళ్లెం రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ జలమండలి లో నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతున్న మూడు ముఖ్య కాంగ్రెస్ అనుబంధ యూనియన్లు, ముస్లిం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్సీ %ఁ% ఎస్టీ అసోసియేషన్, బిసి అసోసియేషన్ ల మద్దతుతో రాబోయే యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐక్యంగా కలసికట్టుగా పోటీ చేయాలని నిర్ణయించడం, చారిత్రకం అన్నారు.

మధు యాష్కి గౌడ్ మార్గదర్శకత్వంలో జలమండలి ఉద్యోగ, కార్మిక సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, వచ్చే యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో అందరు ఐక్యంగా పాల్గొని భారీ విజయాన్ని రాష్ట్ర ప్రభుత్వంకి కానుకగా అందించాలని ఆయన కోరారు. మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా,జలమండలి ఉద్యోగ కార్మికుల తరపున పోరాడుతున్న అన్ని కాంగ్రెస్ అనుబంధ యూనియన్లు కలసికట్టుగా పనిచేయలని విజ్ఞప్తి చేసారు. మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లోఉన్న జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కారం కోసం కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో కంగర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు తోపాటు మూడు జలమండలి యూనియన్ల నేతలు అల్లి శ్రవాన్ కుమార్, బి.దేవేందర్, ఎం.రాజా, కె.ఆనంద్ రెడ్డి, ఎం.రాంచేందర్, రాములు ముదిరాజ్, వి.కృష్ణ, అశోక్, షేర్ బహదూర్, బి.మహేష్, మల్లేష్, ఎండీ. జాంగిర్, లింగామయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఊపిరితిత్తుల క్యాన్సర్ పెరుగుతున్నందున, నివారణ వ్యూహంగా ఎన్ఆర్టి ని సిఫార్సు చేస్తున్న నిపుణులు

హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లో ఊపిరితిత్తుల క్యాన్సర్ పెరుగుతున్న ఆరోగ్య భారంగా మారుతోంది, పొగాకు వినియోగం , చివరి దశ రోగ నిర్ధారణతో దీనికి బలమైన సంబంధం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర వాస్తవ పత్రం (నివేదికల) ప్రకారం, తెలంగాణలో 25.9% వయోజన పురుషులు , 9.8% స్త్రీలు ప్రస్తుతం ఏదో ఒక రూపంలో పొగాకును ఉపయోగిస్తున్నారు.సిగరెట్ ధూమపానం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రాథమిక ప్రమాద కారకం అయితే, బీడీలు, పొగలేని పొగాకు వంటి ఇతర పొగాకు ఉత్పత్తుల వాడకం కూడా క్యాన్సర్ భారానికి గణనీయంగా దోహదం చేస్తుంది. హైదరాబాద్‌లోని వివిధ సంస్థలలో పొగాకు విరమణ మద్దతు సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే, తెలంగాణలో ఊపిరితిత్తుల క్యాన్సర్ పెరుగుతున్న భారం మరియు పొగాకు వాడకంతో దాని సంబంధాన్ని దృష్టిలో ఉంచుకుని, యాక్సెస్, అవగాహన సవాళ్లుగా మిగిలిపోయాయి, ముఖ్యంగా ధూమపానంతో తక్షణ ప్రమాదాన్ని గ్రహించని వినియోగదారులలో.

ఊపిరితిత్తుల క్యాన్సర్ నివారణలో కీలకమైన సవాళ్లలో ఒకటి నికోటిన్ యొక్క వ్యసన స్వభావం, ఇది చాలా మందికి ధూమపానం మానేయడం కష్టతరం చేస్తుంది, ఉపసంహరణ లక్షణాలు , చివరికి తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అటువంటి సందర్భాలలో, నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ ధూమపాన విరమణకు సహాయపడటానికి శాస్త్రీయంగా ధృవీకరించబడిన చికిత్సగా ఉద్భవించింది. ప్రారంభ, మరింత చికిత్స చేయగల దశలో ఊపిరితిత్తుల మార్పులను గుర్తించడానికి తక్కువ-డోస్ సిటి స్కాన్‌ల వంటి సాధారణ స్క్రీనింగ్ ప్రోటోకాల్‌లతో నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ ను సమగ్రపరచాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. డాక్టర్ విపిన్ గోయెల్, కన్సల్టెంట్ మరియు హెడ్ – సర్జికల్ ఆంకాలజీ, లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జరీ, స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్" పొగాకు వినియోగం లేదా ధూమపానం మానేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులకు ఒక ఆచరణాత్మకమైన, అందుబాటులో ఉండే మరియు ప్రభావవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది మరియు క్యాన్సర్ నివారణకు విస్తృత ప్రజారోగ్య ప్రతిస్పందనలో కీలకమైన అంశంగా ఉంచాలి. పొగాకు పొగలో కనిపించే హానికరమైన పదార్థాలు లేకుండా నికోటిన్ యొక్క నియంత్రిత, తక్కువ మోతాదును అందిస్తుంది. భారతదేశంలో నిర్వహించిన క్లినికల్ అధ్యయనాలు ఎన్ ఆర్ టి ముఖ్యంగా ప్రవర్తనా కౌన్సెలింగ్‌తో కలిపినప్పుడు, నిష్క్రమణ రేటును గణనీయంగా పెంచుతుందని చూపించాయి. అంతర్లీన హృదయ లేదా మానసిక పరిస్థితులతో బాధపడుతున్న వ్యక్తులకు కూడా ఎన్ ఆర్ టి సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది, ఇది జనాభాలో ఎక్కువ మందికి ఆచరణీయమైన ఎంపికగా మారుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ తర్వాత కూడా, ఏ దశలోనైనా ధూమపానం మానేయడం వల్ల చికిత్స ఫలితాలు మెరుగుపడతాయని, సమస్యలను తగ్గిస్తుందని మరియు మొత్తం మనుగడను పెంచుతుందని వైద్యులు గమనిస్తున్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్ర వైఖరి వెల్లడించాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని వెంటనే తెలియజేయాలని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు... కేంద్ర ప్రభుత్వ వైఖరి రి అనే అంశంపై తెలంగాణ జన సమితి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ సోదరులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవటానికి రాష్ట్రాల్లో కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బీసీ రిజర్వేషన్లు అమలు కోసం ఐక్యతతో పనిచేయాలని నరసయ్య కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్, నగర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జైపాల్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్, ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్ నగర కోశాధికారి సురేష్ కుమార్, కోఆర్డినేటర్ రవికాంత్, జూబ్లీహిల్స్ ఇన్చార్జి హనుమంతు గౌడ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన రవీందర్ యాదవ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, నగర ఉపాధ్యక్షుడు , అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరు సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్‌లో ఉపాధి అవకాశాలపై అవగాహన ఉండాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ "ఫోరెన్సిక్ సైన్స్‌లో కెరీర్ అవకాశాలు %ఁ% ఉద్భవిస్తున్న ధోరణులు" అనే అంశంపై ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమాన్ని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ చరణ్, ఓయూ ఫోరెన్సిక్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సౌమ్య ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలల నుండి అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి. విజయ చరణ్ మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లను సులభతరం చేయడం, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధిని పెంచడం మరియు విదేశాలలో చదువుకునే అవకాశాలపై అవగాహన కల్పించడం. డిజిటల్ ఫోరెన్సిక్స్ మరియు ఫోరెన్సిక్ సైకాలజీ వంటి ప్రత్యేక రంగాల నుండి ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలు మరియు క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేటర్లు వంటి సాంప్రదాయ స్థానాల వరకు వివిధ రకాల ఉద్యోగ ఎంపికల గురించి అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందని పునరుద్ఘాటించారు. ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలు మరియు క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేటర్‌ల వంటి సాంప్రదాయ పాత్రల నుండి డిజిటల్ ఫోరెన్సిక్స్ మరియు ఇతర రంగాల వంటి ప్రత్యేక ప్రాంతాల వరకు విభిన్న కెరీర్ మార్గాలపై అవగాహన తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె వివరించారు. రిసోర్స్ పర్సన్ షెర్లాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్సెస్ సిఈఓ %ఁ% డైరెక్టర్ రంజీత్ సింగ్. ఫోరెన్సిక్ సైన్స్‌లో విస్తృత శ్రేణి కెరీర్ ఎంపికలు మరియు అత్యాధునిక పరిణామాలపై దృష్టిని ఆకర్షించడం ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం, ఇది ఈ డైనమిక్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం అర్హత కలిగిన కార్మికుల అవసరాన్ని హైలైట్ చేస్తుంది. కొత్త టెక్నాలజీలను స్వీకరించడం ద్వారా సైన్స్, దర్యాప్తు మరియు సమస్య పరిష్కారం పట్ల మక్కువ ఉన్న వ్యక్తుల కోసం డైనమిక్ మరియు ప్రతిఫలదాయకమైన కెరీర్ మార్గాన్ని హైలైట్ చేయాలని డాక్టర్ సౌమ్య తన సందేశంలో వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణ విగ్రహం నిర్మాణానికి స్థలం కేటాయింపు

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01): కామధేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయింపుల్లో స్థానిక ఎమ్మెల్యే ను యాదవులు కోరగా మంత్రాల చెరువు కట్టపై ప్రతిష్ఠించండని సూచన అందించిన సబితా రెడ్డి. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని యాదవ కులస్తులు ఆధ్వర్యంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువు దగ్గర కామధేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహం నిర్మాణం కొరకు స్థలం కేటాయించి, సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డిని వారి స్వగృహం శ్రీనగర్ కాలనీలో కలిసి కోరారు.

**LOST OF DOCUMENT**

**NAME : J. AHALYA D/O J. BHUPATHIRAO**, aged about 28 years, R/o. H.No 10-5-7/6/1 Masabtank, First lancer, Hyderabad-28, TG. Solemnly oath and affirmation declare as under.

1. That I have successfully passed my M.B.B.S Examination in year 2019,through GUNTUR MEDICAL COLLEGE, GUNTUR, ANDHRA PRADESH As I have lost my Permanent Medical Registration Certificate with No.**TSMC/FMR/15887**, while travelling by bike Masab tank First Lancer to Humayun nagar.

IF Anybody Found
Call: 9701406891

IN THE COURT OF THE MACT CUM HON'BLE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
MV.O. P. No. . 2192 of 2024
BETWEEN:
M.Anand ...Petitioner
AND
M/s. Amplus power supply private Limited and others. ...Respondents. To
1. M/s. Amplus power supply private limited, Rep by M/s. M.Srinivas reddy, Owner of Auto bearing No.TS-08-UL-8297, R/o. H.No.2-1-33/1, Shamshiguda, HMT Hills, KPHB Kukatpally, Telangana State-500 036. ...Respondent No.1.
2. K.Suresh S/o. K.Venkatesh. Occ : Driver of Auto bearing No.TS-08-UL-8297, R/o. H.No.20-197/96/1246, Near Army Dental College, Gabbalapet, Contonment Area, Hyderabad, Telangana State -500 087. ...Respondent No.3.
Take notice that the above said O.P. is filed against you Nos.1 and 3 and against other respondent claiming the compensation under MV.Act in connection with injuries sustained by the petitioner in a road accident which was occurred on 22-07-2024 at about 11-50 hours at near Chennapuram X Road, Kapra, Medchal District, Rachakonda in the limits PS,, PS Jawaharnagar by the driver of Auto vehicle bearing No. TS-08-UL-8297and the same is posted to 26-08-2025 at 10-30 AM for your appearance before the above said court. Hence your are hereby directed to appear before the above said court at 10-30 AM on the above said date either in person or through an advocate duly authorized failing which the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT//
K. SRINIVAS REDDY,-9848975038
D. RAJU, Advocates
Flat No.104, Jamuna Towers, Nalgonda X Roads, Malakpet, Hyderabad.

# సినారె జయంతి వేడుక..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వేడుక సాహిత్యాన్నిపతాక స్థాయిలో నిలిపిన కావ్యం విశ్వంభర, సినారే ఆ కావ్య రచన తో తెలుగు భాష కీర్తి ను జాతీయ స్థాయి కి తీసుకు వెళ్లారు అని రాష్ట్ర పున్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ సంయుక్త నిర్వహణ లో సినారె సంగీత పురస్కారం డి ఏ.మిత్ర కు పాతిక వేల నగదు జ్ఞాపిక తో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రాధా రాణి సత్కరించి మాట్లాడారు పాట నిలిచి వున్నంత కాలం సినారే వుంటారు అని ఆలాంటి పాటలు మధురం గా గానం చేసే మిత్ర కు పురస్కారం అందించటం సముచితం గా వుందని అభినందించారు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ తెలుగు పాటకు సాహిత్య గౌరవం అద్దిన వారు నారాయణ రెడ్డి అన్నారు మిత్రా గానం లో ఘంటసాల గళం ప్రకాయ ప్రవేశం చేస్తుంది అని చెప్పారు తెలంగాణా సాహిత్య పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతూ నారాయణ రెడ్డి కి పాట అంటే ప్రాణం అన్నారు ఇక పై పాటలను గానం చేసే వారికి సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ పక్షన వంశీ సంస్థతో కలసి ప్రతి ఏటా నగదు పురస్కారం అందిస్తామనీ ప్రకటించారు వేదిక పై రవాణా శాఖ విశ్రాంత ఉన్నత అధికారి గాంధీ విదేశీ ఆంధ్రుడు వర ప్రసాద్ హజారు కాగా వంశీ రామరాజు స్వాగతం పలికారు డాక్టర్ తెన్నేటి సుధ శైలజ పర్యవేక్షణ చేశారు సుధామయి వ్యాఖ్యానం లో గీతాం జలి వినోద్ బాబు మిత్రా తదితరులు మధురం గా సినీ పాటలు గానం చేశారు.

# అవయవ దానంపై అవగాహన

## మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 'సీఎంఈ' సదస్సు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ప్రముఖమైన మెడికవర్ ఆసుపత్రి బ్రెయిన్ డెత్, అవయవ దానంపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించి, వాటిపై సరైన అవగాహన కల్పించడానికి నొవోటెల్ హోటల్‌లో 'బ్రెయిన్ డెత్, అవయవ దానం, క్లినికల్, నైతిక, చట్టపరమైన దృక్పథాలు' అనే అంశంపై ఒక సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో వైద్య రంగంలో పేరొందిన ప్రముఖులు పాల్గొని అవయవ దానం, బ్రెయిన్ డెత్ వంటి విషయాల గురించి వివరించారు.ఈ రెండు విషయాలు ఆరోగ్య సంరక్షణలో అత్యంత క్లిష్టమైనవి, సున్నితమైనవి. వీటిపై సాధారణంగా ప్రజల్లో అనేక అపోహలు ఉంటాయి. మెడికవర్ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ డైరెక్టర్ డాక్టర్ ఘనశ్యామ్ జగత్కర్ ఈ సదస్సును ప్రారంభించారు. వైద్య పరిజ్ఞానానికి, ప్రజల అవగాహనకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాల్సి న అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. మోహన్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ లలిత రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అవయవ దానం పై అవగాహనను పెంచాలని, సంభావ్య దాతలను నిరుత్సాహపరిచే సాధారణ అపోహలను తొలగించాలని ఆమె ఉద్వేగంగా పిలుపునిచ్చారు.ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ చైర్ డాక్టర్ రాహుల్ పండిట్, సిటిజెన్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ పిబిఎన్ గోపాల్, మెడికవర్‌లోని సీనియర్ నిపుణులు డాక్టర్ రంజిత్, డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ ఖాన్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ అజయ్ షిండే వంటి ప్రముఖ వక్తలు చట్టపరమైన అంశాలు (తో చట్టం), బ్రెయిన్ డెత్‌ను క్లినికల్‌గా ప్రకటించడం, నైతిక సమస్యలు, దాతల లాజిస్టిక్స్, నార్మోథెర్మిక్ పెర్ఫ్యూజన్ వంటి అత్యాధునిక సాంకేతిక అంశాలను గురించి వివరించారు. కేవలం వైద్య అవసరాలకే కాకుండా సామాజిక అవసరాలకు కూడా బ్రెయిన్ డెత్‌ను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం అని ఈ సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించారు. చర్చలలో పాల్గొన్న వైద్యులు వైద్య సమాజం కోసం క్లిష్టమైన అంశాలను సులభతరం చేశారు. ప్రజలకు ఒక స్పష్టమైన సందేశం అందించారు. అవయవ దానం అనేది ఆశకు ప్రతీక. మెదడు చనిపోయిన ప్రతి వ్యక్తి అనేక జీవితాలను కాపాడే శక్తిని కలిగి ఉంటారని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ హరి కృష్ణ మాట్లాడుతూ,"ఉత్తమ పద్ధతులను పాటించేలా వైద్యులను ప్రోత్సహించ డమే కాకుండా, సాధారణ ప్రజలకు సరైన సమాచారాన్ని అందించి, అవయవ దానంపై సరైన నిర్ణయం తీసుకునేలా చేయడమే మా లక్ష్యం "అని చెప్పారు. 20 మందికి పైగా నిపుణులైన వక్తలు, నిజ జీవిత రోగుల కథనాలు, పూర్ణిమ కాంబ్లే (ఫాక్స్ మండల్, అసోసియేట్స్) వంటి న్యాయ నిపుణులు, ట్రాన్స్‌ప్లాంట్ కో-ఆర్డినేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అవగాహన,సమ్మతి, కరుణతో కూడిన సమాజాన్ని రూపొందించడానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. మీడియా కూడా ఈ ప్రాణాలను రక్షించే సందేశాన్ని ప్రజలకు చేరవేయాలని, అవయవ దానం గురించిన సంభాషణలను సాధారణీకరించాలని, మరింత సమాచారం ఉన్న సమాజం కోసం కృషి చేయాలని కోరారు

# నేరాల కట్టడిలో సిసి కెమెరాలు ముఖ్య పాత్ర వహిస్తాయి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలో కోఠి లోని ఐఎంఏ హాల్‌లో నేరాల కట్టడిలో సిసి కెమెరాల పాత్ర పై అవగాహన కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ తూర్పు జోన్ సుల్తాన్ బజార్ డివిజన్ ఏసీపీ ఎం. మట్టయ్య ఆధ్వర్యంలో అన్ని పీఎస్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్ఐలు , ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి. బాలస్వామి, ఐపీఎస్, హైదరాబాద్ తూర్పు జోన్ డీసీపీ జె. నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై సిసిటివి కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత, నేరాల రేటును తగ్గించడంలో వాటి పాత్ర గురించి డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని అన్ని అపార్ట్‌మెంట్ యజమానులు, అన్ని కాలనీ సొసైటీ సభ్యులు మరియు ఏరియా కమ్యూనిటీ సభ్యులు, పెద్దలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరంతా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నివారించడానికి పోలీసులతో కలిసి పని చేస్తామని వారు




హామీ ఇచ్చారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు , వాటి నిర్వహణ , నేరాల కట్టడిలో పోలీసులతో పాటు తమ పాత్ర కూడా ముఖ్యమైనదని తెలిపారు.

# వైభవంగా క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుక

● ఆకట్టుకున్న స్వరఝరివారి సంగీత కార్యక్రమం ● అతిధులను సత్కరించిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఉత్సాహభరింగా, ఆధ్యాత్మికంగా జరిగాయి. కార్యక్రమంలో సంప్రదాయ దీప ప్రజ్వలన, గణపతి స్తోత్రం తో ఆరంభమైన ఈ వేడుకల్లో క్రిస్టల్ లోని కుటుంబ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకల కేక్ కటింగ్, సభ్యుల జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టిఎఎస్‌సిఎ ) ప్రతినిదులు హాజరయ్యారు. టాస్క జనరల్ సెక్రటరీ ఆర్.నరసింహ, వైస్ ప్రసిడెంట్ పి.ఎస్.ఎన్ చౌదరి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం. సత్తయ్యగౌడ్, వైస్ ప్రసిడెంట్ డి. వేణుగోపాల్‌రావు, మేడ్చల్, మాల్కాజ్‌గిరి ఏ. సత్యనారా యణ, పాల్గొనగా సభ్యులు అతిధుల దరిని శాలు వాలతో సత్కరించారు. ఈ వేడుకలో స్వరజ్జరి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కె. జ్ఞానకుమార్, వారి బృందం అందించిన సంగీత కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మహిళల గాన ప్రదర్వనలు భక్తి సాంస్కతిక వాతావరణాన్ని సృష్టించాయి. మహిళల చేత మహిళా కళాకారుల సత్కారం సంతోషంతో కూడిన ఒక భావోద్వేగ తరుణంగా నిలిచింది. ఈ వేడుకను విజయవంంగా నిర్వహించిన క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్‌అసోసియేషన్ కమిటి సభ్యులు కె.శ్యామ్ సుందర్‌రావు అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు టి.మధుసూదన్, జి. నాగన్న, ఆర్. కుమార్, విశ్వేశ్వర్‌రావు, మహిపాల్‌రెడ్డి, హనుమంతరావు, వి. సత్యవతి, జి. విద్యావతి, కె. నీరజారెడ్డి, అనురాధ, వి. కల్పన, పి.వి.వి సత్యనారాయణ,ఎం. అశోక్, రామ్మోహన్, అంజిరెడ్డి, పి. వెంకట్‌రెడ్డి, జావేద్, వీరస్వామి, సాగర్‌కలాల్, బి. రాజ్‌గోపాల్, జె. వేదవ్యాస్, కవితరెడ్డి, ఇందిర, స్వప్న, ఇందువదన, లావణ్య, దుర్గా శిరీష తదితర సభ్యులు కార్యక్రమ విజయానికి కృషి చేశారని క్రిస్టల్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. శ్యామ్ సుందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు, పిల్లలు, కుటుంబ సభ్యులందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.




## అమ్మవారికి ఒడి బియ్యం..... అన్నదానం



సిటీబ్యూరో, ఆగస్టు 1: న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి వొడి బియ్యం సమర్పణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం కమిటీ చైర్మన్ దుర్గయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమం లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. గత ..22 సంవత్సరాల నుండి ..శ్రావణ మాసంలో అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి వితరణ కార్యక్రమం చెపడతారని అనంతరం ఓడి బియ్యం ఒండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించడం ద్వారా కష్టాలు తొలగిపోతాయని జంపన ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్, లక్ష్మణ్, కొమురయ్య, నాగేష్,నర్సింగ్ రావు,కుమార్,మల్లేష్, రామారావు,నర్సింహ, ప్రేమ్ ముదిరాజ్ తో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని టి యు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జనహిత పాదయాత్ర చేపడుతున్న కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఉద్యమకారులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆమెని వెంటనే నెరవేర్చి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంచెం యాదిరెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు రామ్, మున్సిపల్ అధ్యక్షుడు బాబూలాల్ తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేని ఆస్పత్రులు, నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులు, నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హయత్ నగర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ లో పలు క్లీనింగ్లలో ఎలాంటి సర్టిఫికెట్స్ లేకుండా కొందరు ఆస్పత్రులను నడుపుతున్నారని, అనారోగ్యంతో వచ్చిన ప్రజలను ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారితోనే స్వచ్ఛమైన డాక్టర్లపై నమ్మకం పోతుందని అన్నారు. ముఖ్యంగా అబ్దుల్లాపూర్మెట్, హయత్ నగర్, వనస్థలిపురం ప్రాంతాలలో నిచ్చెలవిడిగా ఆసుపత్రులు పెరిగిపోయాయని మెడికల్ ఆఫీసర్స్ తనిఖీలు నిర్వహించాలని కోరారు. నకిలీ డాక్టర్లు, అనుమతులు లేని ఆస్పత్రిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ 17వ వార్షికోత్సవం




కూకట్ పల్లి మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ 17వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లోని హెూటల్ అమృత క్యాసెల్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025–26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతలు నియమించారు. అధ్యక్షుడిగా మధు ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా రాహుల్ చౌహాన్ ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీతో పాటు ఏడుగురు కొత్త సభ్యులు క్లబ్‌లో చేరారు.

సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా క్లబ్ నూతన అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్, ఆయన బృందం ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాదు, అది సేవా మూర్తుల సమాహారం అన్నారు. కొత్త కమిటీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నమ్మకం ఉందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...సమాజ మార్పులో ప్రతి సభ్యుడి పాత్ర కీలకం అన్నారు. యువ సభ్యుల ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టాలి అని పిలుపునిచ్చారు. క్లబ్ డైరెక్టర్ శ్యామ్ గత 17 సంవత్సరాలుగా సంఘానికి అందిస్తున్న

- సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా మధు ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ
- యువ సభ్యుల ద్వారా చేపట్టనున్న మరిన్ని వినూత్న కార్యక్రమాలు



అంకితభావ సేవలను సభ సభ్యులు ఈ సందర్భంగా ప్రశంసించారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని డైరెక్టర్లు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుంది. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు టి. ఆనంద్, రాకేష్ అల్జాపూర్, మెహర్, మనీష్, డా. స్రవంతి, విక్రమ్, సుధ, సుభశ్రీ, అనిల్ మాలో, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రంలో డాక్టర్ పి.ఉషకు పీహెచ్‌డీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఉష డాక్టరేట్ కు అర్హత సాధించారు. మెరుగైన గ్యాస్ సెన్సింగ్ అప్లికేషన్ల కోసం డోప్డ్ టిన్ ఆక్సైడ్ మెటీరియల్స్ అభివృద్ధి,లక్షణం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమ్మోనియా గుర్తింపుపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ డోప్డ్ టిన్ ఆక్సైడ్ సన్నని ఫిల్మ్ ల సంశ్లేషణ, క్యారెక్టరైజేషన్, గ్యాస్–సెన్సింగ్ పనితీరుపై డాక్టర్ ఉష దృష్టి సారించినట్టు తెలియజేశారు. కాడ్మియం, మాంగనీస్, జింక్ వంటి మూలకాలతో డోపింగ్ చేయడం వల్ల టిన్ ఆక్సైడ్ సన్నని ఫిల్మ్ ల గ్యాస్–సెన్సింగ్ సామర్థ్యం గణనీయంగా పెరిగిందని, వాటిని వాస్తవ-ప్రపంచ సెన్సింగ్ అప్లికేషన్లకు ఆశాజనక వనరులుగా ఈ అధ్యయనం వెల్లడించిందన్నారు. సెన్సార్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, గీతం పరిశోధనా నైపుణ్యాన్ని బలోపేతం చేయడాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి పదంలో చంపాపేట్ డివిజన్

## కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధి కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ లో నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాలువ మరియు సీసీ రోడ్ నిర్మాణ పనులను శుక్రవారం జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ వంగమధుసుధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. డివిజన్ పరిధిలోని దాదాపు అన్ని కాలనీలలో సిసి రోడ్లు,వాటర్ లైన్లు, భూగర్భ డ్రైనేజీ పనులను చేపడుతున్నామన్నారు. అవసరమైన చోట సీసీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు తీసుకొని రోడ్లను వేయిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ రోడ్డు వెయ్యాలని కాంట్రాక్టర్ ని అధికారులను కోరారు. రోడ్ల నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వీలైనంత త్వరగా అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి, పో రెడ్డి రవీందర్ రెడ్డి, సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్, నరేందర్ రెడ్డి, యోగిరాజ్, శ్రీధర్ గౌడ్, వినోద్, ధనరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వారి నుంచి...మాకు రక్షణ కల్పించండి

## మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అధికార పార్టీకి చెందిన నాయకుల నుంచి మాకు ప్రాణహాని ఉందని తమకు తగిన రీతిలో రక్షణ కల్పిం చాలని మల్కాజిగిరి నియోజక వర్గానికి చెందిన మహిళా కార్పొరేటర్లు కోరారు. ఈ మేరకు శు క్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్, అల్వాల్, వెంకటాపురం డివి జన్ ల కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, చింతల శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కోఠిలోని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మానవ హక్కుల కమిషన్ కు వారు ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ లు మాట్లా డుతూ, ఇటీవల అల్వాల్ లో జరిగిన బోనా ల చెక్ ల పంపిణీ కార్యక్రమంలో తమ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ పైన, మూకుమ్మడిగా కాంగ్రెస్ నాయ కులు విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. అడ్డుకోవడానికి వెళ్లిన మహిళ కార్పొరేటర్ లపైన, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులపైన మళ్ళీ ఎదురు దాడి చేశారని తెలిపారు. దరమిళ మల్కాజిగిరి చౌరస్తా లో జరిగిన బలప్రదర్శన, హంగామా సంఘటనల తరు వాత తమను కొందరు బెదిరిస్తున్నారని, వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు. మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ తో పాటు కొంత మంది కాంగ్రెస్ నాయకులు తమపై దుష్ప్రచారం చేస్తూ సోషల్ మీడియా లో తప్పుడు పోస్ట్ లు పెట్టిస్తున్నారని, వాళ్లపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ ను వారు వేడుకున్నారు. అలాగే బోనాల చెక్కుల పంపిణీ ఘటనలో తమపై దాడికి పాల్పడ్డ వారిపై ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్న అల్వాల్ సీఐ, సిబ్బందిపై విచారణ చేపట్టాలని ఈ సంద ర్భంగా కార్పొరేటర్ లు, నాయకులు విన్నవిం చారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నేత అనిల్ కిశోర్ గౌడ్, మేకల రాముయాదవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలపై నిర్లక్ష్యం వీడాలి : వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సమితి విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్, హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్ ఏఐకెఎస్ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథులుగా వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు హాజరయి ప్రసంగించారు. నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేయకుండా సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడం తో సహకార వ్యవస్థ చిన్నాభిన్నమై వృత్తిదారులకు తీరని శాపంగా మారిందన్నారు. వెంటనే విభజించి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కుని కల్పించాలని , ప్రమాద వశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు, మేకలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. చదువుకున్న యువతి ,యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని, 50దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 20 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగాల్లో 42 % శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసి కేంద్రానికి పంపించి నెలలు గడిచిన ఆమోదించకుండా బీసీలకు తీరని అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీసీలందరూ ఐక్యంగా పోరాడాలి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ప్రసంగిస్తూ డిమాండ్స్ సాధనకై ఆగస్టు 11 సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని కార్యకర్తలకు జిల్లా అధ్యక్షులకు పిలుపు నిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడంగి శ్రావణ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికి రెడ్డి బుచ్చన్న యాదవ్ రాష్ట్ర సలహాదారు గుడిగె శ్రీనివాస్ యాదవ్ మత్స్య కార్మిక సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి నరసయ్య రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, సంఘ నాయకులు పి బాలయ్య యాదవ్, చేగొండ రాజన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దారిలో డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన లచ్చిరెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెల ంగాణ ప్రభుత్వం జులై 29న ఇచ్చిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల ప్రమోషన్లలో నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్ పొందిన వి.లచ్చిరెడ్డి అక్రమాలపై విజిలెన్స్ డీజీతో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులకు న్యాయం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నాలుగేళ్లకు పైగా పరారీలో ఉన్న వి. లచ్చిరెడ్డికి నిబంధనలకు విరుద్ధంగా సుమారు కోటి రూపాయల జీతం చెల్లించడమే కాకుండా, అక్రమంగా ప్రమోషన్ ఎలా ఇచ్చారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు.స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల ప్రమోషన్లలో కేవలం వి.లచ్చిరెడ్డి తాను యూనియన్ నాయకుడినని చెప్పుకుంటూ, సీసీఎల్ఏ ను అడ్డా చేసుకొని వివిధ సెక్షన్లలో వున్న ఉద్యోగులు రాంబాబు (సీసీఎల్ఏ సూపరింటెండెంట్) , వేణు (సెక్షన్ ఆఫీసర్ సెక్రటేరియట్) లతో కుమ్మక్కై తనకు ప్రమోషన్ వచ్చేందుకు తన ముందు వున్న అర్హులను తప్పించి ఏ మాత్రం అర్హత లేని తను చట్టవిరుద్ధంగా ప్రమోషన్ తీసుకున్నాడని ఆరోపించారు. లచ్చిరెడ్డిపై రంగారెడ్డి కలెక్టరేట్లో నమోదైన కేసు పెండింగ్లో వున్నదని తెలిపారు.2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి రిపోర్ట్ చేయగా...ఎలాంటి విచారణ చేయకుండానే సుమారుగా 4 సంవత్సరాల రెండు నెలలు (1500 రోజులు) సెలవులో వున్నా అతనికి పిడి సిఎంఆర్ఓ సీసీఎల్ఏ లో పోస్టింగ్ ఇవ్వడం చట్టవిరుద్ధ%శీ%. అలాంటి వ్యక్తికి నిబందనలకి వ్యతిరేకంగా తన సెలవు కాలాన్ని రెగ్యులరైజ్ చేసి పరారీలో ఉన్న లచ్చిరెడ్డికి సుమారుగా కోటి రూపాయలు జీతం చెల్లించటం దారుణమన్నారు. మళ్లీ అలాంటి వ్యక్తికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టరుగా ప్రమోషన్ ఇవ్వడం అత్యంత దారుణమన్నారు.లచ్చిరెడ్డి అక్రమాలపై విజిలెన్స్ డిజి చే విచారణ జరిపి, అతనిపై చర్యలు తీసుకుని, మూడు రోజుల కిందట ఇచ్చిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల ప్రమోషన్లను పున: పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు బడేసాబ్, వివి గౌడ్, గాలిగల్ల సాయిబాబా, సయ్యద్ గూడూషా, గోటూరి రవీందర్ గౌడ్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, దివాకర్ గౌడ్, నరసింహ యాదవ్, రేనట్ల మల్లేష్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ తదితరులు

## రంగు రాళ్ల ప్రకాశవంతమైన ఆకర్షణ, వరలక్ష్మి వ్రతం స్ఫూర్తి మిళితం చేసుకున్న సమృద్ధి కలెక్షన్‌ను విడుదల చేసిన తనిష్క్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటాటా సంస్థకు చెందిన భారతదేశపు అతిపెద్ద ఆభరణాల రిటైల్ బ్రాండ్ అయిన తనిష్క్ వర మహాలక్ష్మి పండుగ స్ఫూర్తిని వేడుక జరుపుకోవడానికి సంస్కృతి పేరెపతి ఆభరణాల కలెక్షన్ అయిన సమృద్ధి ని విడుదల చేసింది. ఆర్థిక సమృద్ధి, ఆరోగ్యం, విజయం కోసం ఆశీర్వాదాలను ఈ పండుగ ఆహ్వానిస్తుందన్న నమ్మకం. ఆంధ్రప్రదేశ్, తెలంగాన సాంస్కృతిక వైభవంలో అంతర్భీనమైన ఈ పండుగ వేళ, తనిష్క్ యొక్క తాజా కలెక్షన్ సమృద్ధి సాంప్రదాయ దీపం నుండి ప్రేరణ పొందింది. పండుగ సంతోషాన్ని మరింత పెంచడానికి తనిష్క్ ఇపుడు బంగారు ఆభరణాలప గ్రాముకు రూపాయలు 450 వరకు తగ్గింపును, వజ్రాల ఆభరణాల విలువపై 20 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. ఈ సీజన్‌లో అద్భుతమైన డిజైన్ల వైభవాన్ని ఆస్వాదించడానికి కస్టమర్లు తనిష్క్ గోల్డ్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్‌ను కూడా పొదవచ్చు. ఈ ఆఫర్‌లు ఆగస్టు 7 నుండి 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని తనిష్క్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. తన వారసత్వాన్ని సృష్టించుకుంటూనే తన మూలాలను సైతం గౌరవించే ఆధునిక భారతీయ మహిళ కోసం రూపొందించబడిన సమృద్ధి కలెక్షన్‌లో క్లిష్టమైన నకాషి పని,యాంటిక ఫినిష్, అద్భుతమైన రంగుల రాళ్లు ఉన్నాయి. సమృద్ధి అనేది కేవలం ఒక కలెక్షన్ మాత్రమే కాదు అది లక్ష్మీ దేవికి,పురోగతిని




స్వీకరిస్తోన్నప్పటికి సంప్రదాయాన్ని అనుసరించే ప్రతి స్త్రీ యొక్క స్ఫూర్తికి నివాళి. ఈ కలెక్షన్ విడుదల సందర్భంగా తనిష్క్ ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పెల్కి త్వెరింగ్ మాట్లాడుతూ వరమహాలక్ష్మి అనేది సమృద్ధి, స్త్రీత్వం యొక్క శాశ్వత బలానికి ఒక వేడుక -తనిష్క్ వద్ద మాతో లోతుగా ప్రతిధ్వనించే విలువలు, సమృద్ధితో మేము ఈ శాశ్వత భావాలను అర్థవంతమైన డిజైన్‌లోకి అనువదించామని తెలిపారు. కాంతి, శ్రేయస్సు యొక్క పవిత్ర ప్రతివాదంతో ప్రేరణ పొందిన ఈ కలెక్షన్ తమ వారసత్వాన్ని సృష్టిస్తూనే తమ మూలాలను గౌరవించే ఆధునిక భారతీయ మహిళకు మా నివాళి అన్నారు. సాంస్కృతికంగా, అంతర్లీనంగా మారిన ఆవిష్కరణపై నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని మా కస్టమర్లకు పండుగ ఆభరణాల అనుభవాన్ని సమృద్ధి చేస్తోందని వివరించారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించం!

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :33 జిల్లాల్లో పనిచేస్తున్న రాష్ట్రగ్రంథాలయ సంస్థ ఔట్ స్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కు ఎన్నడూ ముప్పు ఉండదని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా. ఎం డీ రియాజ్ భరోసా ఇచ్చారు.అన్ని జిల్లాల లైబ్రరీల చైర్మన్ల తో సమావేశం ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు.ప్రభుత్వం వేతనాల చెల్లింపులో జాప్యం ఐతే ఏజెన్సీ ఏర్పాటు చేశారని ఏజెన్సీ వేతనాలు చెల్లించి బిల్లు పెట్టుకుంటుందని కానీ ప్రభుత్వం పైసలు ఇచ్చిన తరువాతే కమీషసన్ తీసుకుని ఏజెన్సీ వేతనాలు ఇవ్వడం సరికాదని రియాజ్ అన్నారు.అందుకే ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానం పై విధాన పరమైన నిర్ణయం కోసం ఓ కమిటీ వేసిందని అన్నారు.ఏజెన్సీ స్థానంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వసమే నేరుగా వేతనాలు చెల్లించే అంశం పై చర్చలు సాగుతున్నాయని..గ్రంథాలయ సంస్థ లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డేటా.కోసం .సమస్య ల గూర్చి క్షే త్ర స్థాయిలో వాస్తవాలకోసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసామని రియాజ్ పేర్కొన్నారు.సంస్థ కార్యదర్శులు ఎవరైనా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అకారణంగా వే దించినా తొలగించినా తనకు మెసేజ్ చేస్తే చర్యలు తీసుకుంటామని సంస్థను మోస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాపాడు కుంటామని రియాజ్ పేర్కొన్నారు. సంస్థ సెంట్రల్ ఫోరమ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చాగంటి అయోధ్య ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్ ట్రెజెరర్ సుకేష్. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు సుగ్రీవ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీని ప్ర కటించారు. 33 జిల్లాల నుండి లైబ్రరీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.వారి డిమాండ్లను డా. రియాజ్ కు విన్నవించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. శుక్రవారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దూరికి సత్కారం!




కాశీ తెలుగు సంగమం శీర్షికన త్రిభాషా మహాసహస్రావధాని పద్మాకర్ శతావధానం కార్యక్రమంలో ప్రముఖ కవి, వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు పాల్గొన్నారు. తన కవితాప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దూరిని నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## లైబ్రరీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ఇవే...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేతలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ విధానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ గ్రంధాలయ సంస్థ లో పనిచెస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మినహాయించి రెగ్యులర్ పోస్టులకు ప్రభుత్వ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగాలకు 30 శాతం వెయిటేజ్ ఇవ్వాలని కోరారు.సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరారు.ప్రతి సంవత్సరం రూ.1000/- వేతనం పెంచాలని తెలిపారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మరణానంతరం దహన సంస్కారాలకు రూ.30 వేలు ఎక్స్ గ్రేషియా రూ.10 లక్షలు అందివ్వాలని డిమాండ్ చేశారు.వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు..అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ సమయం లో రూ. 10 లక్షలు ఇవ్వాలని కోరారు.మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 6 నెలలు ఇవ్వాలని కోరారు.ఉద్యోగులకు ఐడీ కార్డ్స్ ఇవ్వాలని మొత్తం 8 డిమాండ్స్ ను రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్షులు డా. రియాజ్ కు అందించారు.ఆయన ఉద్యోగుల డిమాండ్స్ పై సానుకూలంగా స్పందించారు.తాను కూడా ఔట్ సోర్సింగ్ లో ప్రొఫెసర్ గా పని చేసిన అనుభవం ఉందని కాకతీయ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ ఉద్యోగం సాధించి తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యోగానికి రాజీనామ చేసిన్నట్లు తెలిపారు.4నెలలుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు అంద క పోవడం బాధాకరమని ఈ విషయం పై సోమవారం లోపు నిర్ణయం చెబుతా నని రియాజ్ హామీ ఇచ్చారు.సుగ్రీవ అధ్యక్షులు చంద్ర శేఖర్ ప్రధాన కార్య దర్శి అక్త ర్ రవి కోశాధికారి గా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కమిటీని ప్రకటించారు.ఉపాధ్యక్షులు 4 సంయుక్త కార్య దర్శులు 4గురు తో పాటు ఈసీ మెంబెర్స్ ను ఎన్నికున్నారు.అన్ని జిల్లాలకు ప్రాధాన్యత కల్పంచారు.

# అవినీతి రహిత పాలనే ప్రజా పాలన లక్ష్యం

- ప్రభుత్వ తీరుతో అక్రమార్కుల గుండెల్లో దడ
- గత ప్రభుత్వ హాయంలో అవినీతికి కేరాఫ్ గా డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు
- గతంలో ధనిక బిఆర్ఎస్ సానుభూతిపరులు ఇన్ బి నిరుపేదలు అవుట్
- అవినీతిపరుల నిగ్గు తేల్చటానికే ఎంక్వైరీ
- నందనవనంలో దళారులకు కొంగుబంగారమైన డబుల్ బెడ్ రూములు
- నిరుపేదలకు అండగా ఇందిరమ్మ రాజ్యం
- హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: గత ప్రభుత్వ హాయంలో డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో నిజమైన నిరుపేదలకు న్యాయం జరగలేదని, ప్రజా పాలన సాక్షిగా వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి అన్నారు. నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యాలు. అటువంటి ప్రభుత్వాలు గతి తప్పి పాలిస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలో పేదవాడి పేరుతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయన్నారు. ధనికులను పేదలుగా మార్చి ఇండ్లను కేటాయించి నిజమైన లబ్ధిదారులను రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో స్థానిక శాసనసభ్యుల మార్క్ స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దానికి తోడు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో దళారులు చెలరేగి డబుల్ బెడ్ రూమ్ లను ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. నందనవనంలో లెక్కల్లో తేడా వచ్చి దళారులు ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ వీధికి ఎక్కిన విషయం విధితమే. ఇప్పటికీ నందనవనం కేటాయింపుల్లో అసలైన లబ్ధిదారులు బయట ఉంటూ అక్రమార్కులు ఇళ్లల్లో నివసిస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ,పోలీసులు ,కలెక్టర్ వంటి వారి దృష్టికి చేరిన ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. అటువంటి వారి నిగ్గు తేల్చడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ ప్రారంభించింది అన్నారు. విచారణలో అక్రమమని తేలితే వారికి డబుల్ బెడ్ రూమ్ కట్ చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. దొడ్డిదారిన దక్కించుకున్న ఇళ్లను అద్దెలకు ఇచ్చుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరుపుతూ లబ్ధిదారులు కేటాయించిన ఇంటిలో లేనిపక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పార్టీలకతీతంగా అసలైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తుందన్నారు. ఎన్నికల హామీలను తూచా తప్పకుండా ప్రభుత్వం అమలు చేయడంలో సఫలీకృతమైందన్నారు. కేవలం ఉనికిని చాటుకుంటానికే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని శశిధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇంటింటికి మాగంటి వజ్రనాథ్

## యూసఫ్ గూడాలో కొనసాగుతున్న కార్యక్రమం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: “ఇంటింటికి మాగంటి వజ్రనాథ్” అనే ప్రజా పరిచయ కార్యక్రమంలో భాగంగా యూసఫ్ గూడా డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాళ్లు అమ్మాజీ, ఆదిలక్ష్మి, కైసర్ జాన్, నాగమణి, నూర్జహాన్, రేష్మ, రత్నకుమారి ని మాగంటి వజ్రనాథ్ వారి ఇళ్లకు స్వయంగా వెళ్లి కలిశారు. వారి కుటుంబాలతో ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు బసవరాజు, పెరుక రవి, శ్రీనివాస్, వినోద్ చౌదరి, హాసన్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ముబీన్, రమాదేవి, స్రవంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ తీరును ఎండగట్టాలి : ముదిరాజ్ సంఘం నాయకులు

అమీర్ పేట,మేజర్ న్యూస్: 42 శాతం రిజర్వేషన్ల పేరుతో తెలంగాణలోని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని సనత్ నగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్,సిర్మని నరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం బీసీ కులాలకు రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి అందులో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తోందన్నారు.దీని వల్ల కేవలం 32శాతమే బీసీలకు రిజర్వేషన్లు వస్తాయన్నారు.తద్వారా బీసీ కులాలు నష్టపోతాయన్నారు.ఇప్పటికే కుల అనుబంధ పనులను ముస్లింలు కబ్జా చేస్తున్నారని..ఇప్పుడు రిజర్వేషన్లను కూడా దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించడాన్ని తప్పుబట్టారు.మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ ముస్లింలకు బీసీ రిజర్వేషన్లలో స్థానం కల్పించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుజ్జగింపు రాజకీయాల కోసం బీసీలను బలి చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు.కులమే లేని మతంలో రిజర్వేషన్లను ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు.మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని తెలియదా అని అడిగారు.కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా అగస్టు 2న బిజెపి ఓబీసీ మోర్చా తలపెట్టిన ఓబీసీ మోర్చా ధర్నాకు మద్దతును పలికారు.నేడు



ధర్నాకు ముదిరాజులు,బీసీ కులాలవారు పెద్ద ఎత్తున హాజరై విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు.తద్వారా బీసీలు రిజర్వేషన్ నష్టపోకుండా గళం విప్పాలని కోరారు.ఈ సమావేశంలో సనత్ నగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు విఠల్ మురళి,సలహాదారుడు సి.నాగరాజు,ఉపాధ్యక్షులు శివశంకర్,ప్రధాన కార్యదర్శి జె.రాజు తదితరులున్నారు.

# అవగాహన..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హెూలీ మదర్ ఉన్నత పాఠశాల లో ఈ రోజు ఆడ పిల్లల కు, మగ పిల్లలకు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి సమాజం లో ఎలా నడుచుకోవాలో అవగాహన కల్పించారు. మగ పిల్లలకు 18 ఏళ్ళు నిండకుండానే ద్వి చక్ర వాహనాలు నడుపుతున్నారని , దాని వల్ల జరిగే నష్టాలు ఆమె విశదీకరించారు. ఈ క్రమం లో హెూలీ మదర్ ఉన్నత పాఠశాల యజమాని మావుదూరు సూర్యనారాయణ మూర్తి పాఠశాల విద్యార్థి, విద్యార్థినులకు గీతా మూర్తి ని పరిచయం చేసారు. శివ అనే పదవ తరగతి విద్యార్థి బెట్టింగ్ యాప్స్ వల్ల హాని జరుగుతుంది అని గీతా మూర్తి గారు చెప్పడం అర్థం అయ్యింది అని అన్నాడు. శ్రీ సూర్య నారాయణ మూర్తి , ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేస్తున్న గీతా మూర్తి నీ మెచ్చుకున్నారు. అటు తర్వాత ఆమెను ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో మల్కాజ్ గిరి విహెచ్ పి జిల్లా కార్యదర్శి రజినీకాంత్ , సహా కార్యదర్శి నాయిని రాజి రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్రామర్ స్కూల్ ఐ.సి.ఎస్.సి.లో ఎన్ సి సి జూనియర్ డివిజన్ యూనిట్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అత్యంత ప్రాముఖ్యమైన కార్యక్రమాల్లో జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) ఒకటి. ఈ సామాజిక దృక్పథానికి ప్రతినిధిగా కుంట్లూరులోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఐ.సి.ఎస్.సి. ఓ మైలురాయిని అధిగమించింది. ఈ పాఠశాల 1 (టి) బటాలియన్ ఎన్ సి సి జెడి వింగ్‌లో అధికారికంగా చేరి, ఎన్ సి సి జూనియర్ డివిజన్ యూనిట్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్ సి సి రైజింగ్ సెరమనీ సందడి వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 1 (టి) బటాలియన్ ఎన్ సి సి యొక్క కార్యనిర్వహణ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ కె. ఎస్. పాండియన్, జెడి వింగ్ ప్రారంభోత్సవానికి శుభారంభం చేశారు. యువతలో క్రమశిక్షణ, సేవా దృక్పథం, బాధ్యతా నైతికత వంటి విలువలు నిలదొక్కుకునేందుకు ఎన్ సి సి ఎంతగానో దోహదపడుతుందని ఆయన ప్రసంగంలో ప్రస్తావించారు. “ఎన్ సి సి అనేది కేవలం యూనిఫాం ధరించడం మాత్రమే కాదు. అది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే ప్రస్థానం. ఇది దేశానికి మనం చేసే ఓ మౌన వాగ్దానం. ఇది నాయకత్వ లక్షణాల్ని, పౌర బాధ్యతల్ని అభివృద్ధి చేసే వేదిక” అని లెఫ్టినెంట్ కర్నల్ పాండియన్ వ్యాఖ్యానించారు. కార్యక్రమం ప్రారంభం ఎన్ సి సి జెండా ఆవిష్కరణతో జరిగింది. ఇది సైనిక శక్తి, బాధ్యత మరియు గౌరవానికి సంకేతంగా నిలిచింది. ఆ తర్వాత జరిగిన కర్టెన్ రైజర్ ప్రదర్శన విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పింది. దృశ్యాలు, వ్యాఖ్యానాలు, సంగీతం మిళితమై దేశభక్తి సందేశాన్ని కళాత్మకంగా పరిచయం చేశాయి. స్కూల్ కౌన్సిల్ సభ్యుల స్వాగత ఉపన్యాసం, ప్రార్థన కార్యక్రమం వాతావరణాన్ని మరింత ఘనతకు చేర్చాయి. జాతీయ గీతంతో ముగిసిన ఈ కార్యక్రమం విద్యార్థుల హృదయాల్లో దేశభక్తి భావనను బలపరచింది. ఈ ప్రారంభం ద్వారా పాఠశాల వారి నిబద్ధత స్పష్టమవుతుంది మొత్తంగా విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నది. ఈ ఎన్ సి సి యూనిట్ ప్రారంభం ద్వారా విద్యార్థులకు దేశరక్షణ, సామాజిక బాధ్యత, సమయ పాలన వంటి విలువలతో పాటు భవిష్యత్తులోని విభిన్న రంగాల్లో అవార్డులు, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాల దిశగా దోహదపడే అవకాశం ఏర్పడింది. పాఠశాల “ఏకత్వం మరియు క్రమశిక్షణ” అనే మంత్రంతో యువతను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ముందంజ వేస్తున్నదని స్పష్టమవుతోంది. సంప్రదాయ విద్యకు వెలుగు నూర్చే ఈ ఎన్ సి సి యూనిట్ పాఠశాల అభ్యుదయాన్ని సూచించే మరో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే కాదు, దేశ భవిష్యత్‌కు ఆశాజ్యోతి అందించే శక్తివంతమైన మొదటి అడుగు.

# ధర్మపురి మధుకు డాక్టరేట్



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఫిజిక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ధర్మపురి మధుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి ఉపేందర్ పర్యవేక్షణలో వాలెంట్ మెటల్ ఆక్సైడ్ ఆధారిత సెమీ కండక్టర్ ఫోటో క్యాటాలసిస్ ద్వారా మురుగునీటి నుంచి సేంద్రియ రంగులను తొలగించడంపై పరిశోధనలు అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్డి సిద్ధాంత గ్రంథాన్ని అందజేసినందుకు హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం మధుకు డాక్టర్ను ప్రకటించింది. ఈ సందర్భంగా హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్స్ శ్రీనివాసరెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, అధ్యాపకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ మధును అభినందించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం ఆయన నివాసంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలకు ఆర్థిక సహాయం పొందుతున్నారని చెప్పారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్ ,ఎండి ఇబ్రహీం, ఎల్లం నాయుడు, శ్రీధర్ రెడ్డి, రాంచందర్, భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రావు, వెంకట్ నాయక్,పూర్ణ, వెంకటేష్, శ్రీకాంత్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ అభివృద్ధికి కృషి చేస్తా



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ లోని వినాయక నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మార్నింగ్ వాక్ లో భాగంగా వినాయక నగర్ కాలనీలో వివేకానంద స్కూల్ నుంచి పోచమ్మ టెంపుల్ చౌరస్తా, లైబ్రరీ వరకు జరుగుతున్న సిసి రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. వెంకటేశ్వర స్కూల్ రోడ్డు నుండి వాటర్ స్టాగేషణ్ పాయింట్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కళ్లెం శంకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సాయిరాం గౌడ్, సోమిరెడ్డి, దాసరి మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, కాలనీవాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చేయడంతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు మరియు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధి కోఠిలోని ఐ.ఎం.ఏ.హాల్‌లో సి.సి.టి.వి. అవగాహన కార్యక్రమం




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః సుల్తాన్‌బజార్ డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోఠిలోని ఐ.ఎం.ఏ.హాల్‌లో సి.సి.టి.వి. అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. ఎం. మట్టయ్య పర్యవేక్షణలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి,డి.సి.పి. జె. నర్సయ్యలు ముఖ్య అతిథిగా హాజరై,సి.సి.టివి కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత,నేరాట రేటును తగ్గించడానికి దాని అవగాహన గురించి డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సుల్తాన్‌బజార్ డివిజన్‌లోని అన్ని అపార్టుమెంట్ యాజమానులు,అన్ని కాలనీ సోసైటీ సభ్యులు,ఏరియా కమ్యూనిటీ సభ్యుల పెద్దలు ఈ సమావేశానికి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చట్ట విరుద్ధ కార్యకలాపాలను నివారించడానికి మరిన్ని సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేస్తామని,వాటి నిర్వహణను చూసుకుంటామని,నేరాలను తగ్గించడానికి జాగ్రత్తలు తీసుకోవడంద్వారా పోలీసులకు సహాయం చేస్తామని వారు డి.సి.పి.కి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,అపార్టుమెంట్ల యాజమానులు,అన్ని సోసైటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణకు ఏర్పాట్లు

- బోరబండ ప్రధాన రహదారి విస్తరణకు చర్యలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
- త్వరలో విస్తరణ పనులు ప్రారంభం : బాబా ఫసియుద్దీన్





బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ రోడ్డు విస్తరణ కొరకు బోరబండ నుంచి సైట్-3 వరకు (హైటెక్ సిటీ అనుసంధాన రోడ్డును) స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి పర్యటించారు. అంతక ముందు సున్నం చెరువు అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. చెరువులో జరగుతున్న పూడికతీత, ప్రహారీ గోడ నిర్మాణం, పచ్చదనం, వాకింగ్ ట్రాక్ తదితర పనుల పురోగతి పనులను పరిశీలించారు. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బోరబండ బస్సు స్టాపు నుంచి సైట్-3 వరకు (హైటెక్ సిటీ అనుసంధానం రోడ్డు విస్తరణ జరపాలని తెలపడంతో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో రోడ్డు విస్తరణ పనులపై పర్యటన చేసారన్నారు. రోడ్డు విస్తరణ పనులపై కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన మొదలు పెట్టబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో...'వరలక్ష్మీ వ్రతం'

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ఆలయాల్లో శ్రావణ మాస ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పలువురు ఉదయమే ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకు న్నారు. ఇందులో భాగంగా శ్రావణ శుక్రవారం మహిళలు తమ ఇళ్లలో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తన ఇంటిలో ముత్తైదువులతో కలిసి 'వరల క్ష్మీ వ్రతం' చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లా డుతూ సకల శుభాలు కలిగే శ్రావణమాసం లో లక్ష్మీదేవిని పూజిస్తే అంతా మంచి జరు గుతుందన్నారు. లక్ష్మీదేవికి అత్యంత ప్రీతి పాత్రమైన శ్రావణ మాసంలో శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం చేస్తే సకలసౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కార్పొరేటర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి నగర ఇంచార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డ్ ను అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలుపారు.

# విచారణలో సంచలనం

● షాకింగ్ కామెంట్స్ చేసిన డాక్టర్ నమ్రత ● డాక్టర్ నమ్రతపై గోపాలపురం పోలీసులు ఐదు గంటల కస్టడీ విచారణ ● చైల్డ్ ట్రాఫికింగ్ ఆరోపణలపై మౌనం, తప్పు చేయలేదని వాదన ● ఏజెంట్లు, ఆశా వర్కర్ల డబ్బు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి ● విజయవాడ, వైజాగ్ బ్రాంచుల నుండి డాక్యుమెంట్స్ సేకరణ ప్రారంభం

సిటీబ్యూరో, ఆగస్టు 1: సృష్టి ఫర్టిలిటీ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో గోపాలపురం పోలీసులు బుధవారం ఆమెను దాదాపు ఐదు గంటల పాటు విచారించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ఆరోపణల నేపథ్యంలో ఈ విచారణ ముమ్మరంగా సాగింది. చైల్డ్ ట్రాఫికింగ్, సరోగసీ పేరుతో పిల్లల విక్రయాలు అనే తీవ్ర ఆరోపణలపై అడిగిన ప్రశ్నలకు డాక్టర్ నమ్రత తగిన సమాధానాలు ఇవ్వలేదు. చాలాసార్లు ఆమె నోరుమెదపక మౌనంగా ఉన్నట్టు సమాచారం. "తాను ఎలాంటి తప్పూ చేయలేదు" అనే సమాధానాన్ని మాత్రమే మళ్లీ మళ్లీ చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసులు ప్రస్తుతం డాక్టర్ నమ్రతతో పాటు, ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఏజెంట్లు, %ూచీవీ%లు, ఆశా వర్కర్ల పాత్రను విచారిస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత మొత్తంలో డబ్బులు వసూలు చేశారని, ఎంత మంది పేద తల్లిదండ్రులకు పిలలను సరోగసీ పేరుతో విక్రయించారని తెలుసుకునేందుకు ప్రశ్నలు చేస్తున్నారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్కు సంబంధించిన విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ బ్రాంచీల పై పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు. ఈ కేంద్రాల్లో ఇప్పటివరకు ఎంత మంది తల్లిదండ్రులు నమోదు చేసుకున్నారన్న దానిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ దంపతుల వివరాలు, వారితో నిర్వహించిన లావాదేవీలు, డబ్బుల పద్ధతులపై ఆధారాలు సేకరిస్తు న్నారు. న్యాయవాదిగా ఉన్న డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ, ఈ కేసులో బాధిత తల్లిదండ్రులను బెదిరించినట్టు వచ్చిన ఆరోపణలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. బాధితుల పైనా, జయంత్ మానసిక ఒత్తిడిని కలిగించాడా లేదా అనే దానిపై స్పష్టత తీసుకొచ్చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కేసులో విచారణలో భాగంగా డాక్టర్ నమ్రత ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా, "మేము పిల్లలను దత్తతకు అరేంజ్ చేసాం" అంటూ బహిరంగంగానే చెప్పినట్టు సమాచారం. ఈ వ్యాఖ్యలు ఆమెపై ఉన్న ఆరోపణలను మరింత బలపరిచే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరిన్ని ఆధారాలు వెలుగు చూసే అవకాశం ఉండగా, న్యాయపరంగా ఈ కేసు పెద్ద దిశగా మారబోతుందని అనిపిస్తోంది.

## నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించిన పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ విభాగం -హెచ్.ఏ.ఎల్.ప్రతినిధి బృందం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్.ఏ.ఎల్.) నుంచి కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురు మంది సభ్యుల ప్రతినిధి బృందం సి.ఎస్.ఆర్.ఇనిషియేటివ్‌కింద ఒక గొప్ప కారణంకోసం శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించారు. కేంద్ర పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్(సి.పి.ఎస్.యు.ఎస్)కోసం నోడల్ విభాగంగా పనిచేసే ఆర్థిక మంత్రిత్వ శాఖలోని పబ్లిక్ ఏంటర్ ప్రైజెస్ విభాగం ఆసుపత్రిని సందర్శించేందుకు ప్రత్యేకంగా హెచ్.ఏ.ఎల్.లతోకల్సి వచ్చారు. ఈ సందర్భంగా హెచ్.ఏ.ఎల్. బృందాన్ని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ప్రొ. డా. జి. విజయ్‌కుమార్ ప్రత్యేకంగా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్, ప్రత్యేకంగా ఆసుపత్రికి హెచ్.ఏ.ఎల్. దానం చేసిన వైద్య పరికరాలను రోగులకు వైద్య చికిత్సలకోసం వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన విభాగాలను హెచ్.ఏ.ఎల్. బృందానికి చూయించారు. ఈ విభాగాల్లో బ్లడ్ బ్యాంక్,ఆపరేషన్ థియేటర్,పాథాలాజీ ల్యాబ్,మెకనైజ్డ్ లాండ్రి వంటి విభాగాలను బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన వైద్య పరికరాల యంత్రాలు సమర్థవంతంగా ఉపయోగిస్తున్నట్లు బృందానికి ఆర్.ఎం.ఓ. డా. నరేందర్ నాయక్‌కు వివరించారు. అదేవిధంగా ఆపరేషన్ థియేటర్‌లోగల పరికరాలనుఅక్కడ డిప్యూటీ సి.ఎస్. డా. దామోదర్ వివరించారు. అనంతరం ఈ బృందం పాథాలజీ ల్యాబ్‌ను సందర్శించి, అక్కడ అన్ని పరికరాలను సరిగ్గా ఉపయోగించబడుతున్నాయో,లేదో పూర్తి గమనించి, అనంతరం వారంత ఎంతో సంతృప్తిని వ్యక్తంచేశారు. అక్కడినుంచి మెకనైజ్డ్ లాండ్రీనికూడ సందర్శించి, లాండ్రి కార్యకలాపాలను స్థాయి,సామర్థ్యం,దానం చేయబడిని నిధుల సమర్థవంతంగా ఉపయోగించడంపట్ల వారిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్.ఏ.ఎల్. తాజా పరికరాలనుకూడా దానం చేయడమేగాక, అబ్స్టెట్రిక్స్,గైనకాలజీ ఓ.పి.డి. భవన నిర్మాణానికికూడ తమవంతు సహకారం అందించింది. నిలోఫర్ ఆసుపత్రికి అధిక నాణ్యతగల పరికరాలను దానం చేసినందుకు డెలిగేట్స్ ప్రత్యేకంగా హెచ్.ఏ.ఎల్.ను ఎంతో ప్రశంసించారు. పేద,అట్టడుగు వర్గాల ప్రజలకు ఈ వైద్య పరికరాలవల్ల రోగులకు మరింత ఉచిత సేవలను అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందని బృందం తెలిపింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్ ప్రత్యేకంగా నిలోఫర్ ఆసుత్రికి హెచ్.ఏ.ఎల్. బందానికి ఎంతో ఉదారంగా సహకారం అందిస్తుననందుకు బృందానికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మైనంపల్లి హన్మంతరావు సహకారంతో బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభం : కాంగ్రెస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో రూ 90 లక్షల ఖర్చుతో కూడిన బాక్స్ డ్రైనేజీ పను లు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మంజూరు కాబడి పనులు ప్రారంభమైనాయని కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతు ల వినోద్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ అన్నారు. స్థానికు లతో కలిసి ఈ పనులను పరిశీలిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ... హనుమాన్ నగర్ లో జరిగిన ఒక కార్యక్రమా నికి వచ్చిన మైనంపల్లి హన్మంతరావు ఈ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజల సమస్యలను విని, అతి త్వరలో ఈ పనిని తాను చేపిస్తా నని హామీనిచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మైనంపల్లి హన్మంతరావు బడ్జెట్ లో రూ 90 లక్షలు మంజూరు చేయించగా, నేడు ఈ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ ప్రజలు, మైనంపల్లి హన్మంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, దశ రథ్ రెడ్డి, భాస్కర్, శివాజీ, చందు, నరసింహ, మల్లేష్ ,పాండురంగచారి, జగదీష్, ముక్తార్, వినయ్ కుమార్,అభిలాష్, హరీష్, బసవ య్య, రాణి, హనుమంతు, పద్మ, సుశీల, రాములమ్మ, వరలక్ష్మి, కళ్యాణి, ఉమా, భాను ,ప్రకాష్ ,భరత్ కుమార్, సిరాజ్, రాజ్ కుమార్ , ముత్యాలమ్మ, అనిత, జహీ రా, మమత, భరత్, యాదగిరి, శారద, మంగమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివి నగర్ ప్రాథమిక క్యాంపస్‌లో శుక్రవారం గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ, ప్రత్యేక అతిథిగా ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్ నందిని అగసారా, గౌరవ అతిథిగా చైర్మన్ పి. శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, స్వాగత ఉపన్యాసంతో కొనసాగింది. కొత్తగా నియమించబడిన నాయకులను ఆదర్శప్రాయంగా నడవాలని, సంస్థ విలువలను నిలబెట్టాలని తెలిపారు. అనంతరం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, వారి డిప్యూటీలు, హౌస్ కెప్టెన్‌లకు ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్ కలిసి బ్యాడ్జ్‌లు, సాష్‌లను ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమంలో సయ్యద ఖురతుల్ అయెన్, యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ విద్యార్థుల మనోహరమైన నృత్య ప్రదర్శన, ఐక్యత, బలాన్ని ప్రదర్శిస్తూ ఆకట్టుకునే పిరమిడ్ షో ప్రేక్షకులను అలరించాయి.

## మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లో నూతన రేషన్ కార్డుల పంపిణీ మహోత్సవ కార్యక్రమం కర్మన్ ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరుకాగా.. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి , కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , సుజాత నాయక్ , రావుల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ , కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి , తహసిల్దార్లు వేణుగోపాల్, జానకి గారు, డీఎస్ఓ వనజాత , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుజాత లు పాల్గొన్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కార్పొరేటర్ ఉప్పలపాటి




హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి నాగిరెడ్డి, జిహెచ్ఎంసి ఆయా శాఖల సంబంధిత అధికారులతో కలిసి మియాపూర్ డివిజన్ పరిధిలోని అమన్ కాలనీ, చిరంజీవి నగర్, ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలలో శుక్రవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య చర్యల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రజలను చైతన్య పరుస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని, వర్షపు నీరు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిఈ దుర్గాప్రసాద్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎంటమాలజీ ఏఈ చిన్న రమావత్, శానిటేషన్ ఎస్ఆర్పి మహేష్, స్థానిక నాయకులు, సుప్రజ, మహమ్మద్ ఖాజా, అఫ్రోజ్, జహంగీర్, రామ్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1వ తేదీ మాలలకు బ్లాక్ డే



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, ఆ తీర్పుని ఆసరాగా చేసుకొని రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన రోజును మాలలకు బ్లాక్ డే గా ప్రకటిస్తున్నామని మాల స్టూడెంట్ జెఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ తెలిపారు. ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్‌ని పాటించకుండా సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేశారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో మూడో గ్రూపు రోస్టర్ పాయింట్ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే రోస్టర్ పాయింట్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల పెరిగిన జనాభా ప్రాతిపదికన 20 శాతం వరకు రిజర్వేషన్లను పెంచాలన్నారు. అలాగే మాల సంక్షేమ భవనానికి ఐదు ఎకరాల భూమితో పాటు 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలా స్టూడెంట్ జేఏసీ ఓయూ ప్రెసిడెంట్ దాసరి రవి, నామ సైదులు, కరుణ్, ప్రవీణ్, ప్రదీప్, లింగమూర్తి, శ్రీకాంత్, రాకేష్, శివ, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ కాలనీలో పోచమ్మ, ఎల్లమ్మ గుడులపై మండపాల తొలగింపు

- దేవాలయాల వద్ద కాలనీల వాసుల ధర్నా
- అధికారుల తీరుపై మండిపడ్డ కటికరెడ్డి అరవింద్‌రెడ్డి
- హిందువుల మనోభాలు దెబ్బతీశారంటు ఆగ్రహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో ఉన్న పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాలపై ఉన్న మండపాలను హయత్‌నగర్ ఎమ్మార్వో తన సిబ్బందితో వచ్చి అన్యాయంగా కూల్చి వేయడం హేయమైన చర్య అని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అన్నారు. ఎవరో ఆకాశ రామన్న ఫిర్యాదు చేశాడని ఎమ్మార్వో తన సిబ్బందితో వచ్చి మండపాలను కూల్చి వేయడం ఎంత వరకు సమంజసమని ఇది కేవలం హింధువుల మనోభావాలను దెబ్బ తీసే వ్యవహారమేనంటు అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. బ్యాంక్ కాలనీలో ఆలయాల మండపాలను కూల్చి వేశారన్న విషయంపై కాలనీ వాసులు, హింధు బంధువులతో కలిసి కటికరెడ్డిఅరవింద్‌రెడ్డి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకాలువ మీద అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని ఎమ్మార్వోకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా కూడా స్పందించ లేదని, నిజంగా వృత్తిపట్ల చిత్త శుద్ధి ఉంటే రాచకాలువ మీద నిర్మించిన ఇండ్లను వెంటనే కూల్చి వేయాలన్నారు. హింధువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. హిందువుల మనో భావాలను దెబ్బతీసిన ఎమ్మార్వో పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గాయత్రినగర్ ఫేస్ – 4 అధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ అధ్యక్షులు శేఖర్, భవాని ఎన్‌క్లెవ్ అధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, రాంబాబు నాయక్, శ్రీశైలం, పెద్ద ఎత్తున పరిసర కాలనీల వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణమి జన్మదిన వేడుకలు


**ఆశీర్వదించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**

**పాల్గొన్న కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: టిపిసిసి ఉపాధ్యక్షుడు,కూకట్పల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కార్యాలయం అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బండి రమేష్ పాల్గొని పౌర్ణిమచేత కేక్ కటింగ్ చేపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, మధు, జి. నరేష్, అశోక్ చారి,రఘుపతి,పాల్గొన్నారు

## ప్రజల హృదయాలలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న నాయకులు కూన వెంకటేష్ గౌడ్ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేద ప్రజల హృదయాలలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్ అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 125 గాజుల రామారం పరిధిలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషిచేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నారి క్రీతిన్ శివ్ పుట్టినరోజు వేడుక

**ఆశీర్వదించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01) 5 : శంషాబాద్ మండల పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ ఆనేగౌని నరసింహ గౌడ్ మనవడు, ఆనేగౌని శ్రీధర్ %-% మౌనిక దంపతుల కుమారుడు క్రీతిన్ శివ్ గౌడ్ మొదటి పుట్టినరోజు శుక్రవారం రాత్రి శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని జైత్రి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరై చిన్నారి క్రీతిన్ శివ్‌తో కలిసి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అభిలషించారు. పుట్టినరోజు వేడుకలో పిసిసి ఉపాధ్యక్షుడు వేణు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.చంద్ర రెడ్డి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్, చిన్న గోల్కొండ పిఏసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, సుదర్శన్ గౌడ్, రాజ్‌కుమార్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పొగాకు రాజగోపాల్, రాణి రవి, దేవిక జగన్ గౌడ్, మహేందర్ రెడ్డి, సుజాత వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు దేపల్లి జ్యోతి గౌడ్, యాదయ్య గౌడ్, జ్యోతి రవీందర్, కుమార్ స్వామి గౌడ్ పాల్గొన్నారు. అదే విధంగా పార్టీ సీనియర్ నాయకులు నందరాజ్ గౌడ్, కట్ట సంతోష్ గౌడ్, చిలుక మర్రి మహేందర్, కోటేశ్వర్, క్రీతిన్ శివ్‌ను ఆశీర్వదించారు.

## గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ నాయకులు సురేందర్, హనుమంత్‌ల ఆధ్వర్యంలో....

## రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ జెరిపేటి జైపాల్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



చ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జెరిపేటి రామచంద్ర రాజు, రాజేంద్ర, కవి రాజ్, సూర్య రాథోడ్, మారెళ్ళ శ్రీనివాస్, రామచంద్ర, సురేంద్ర హనుమంతు, శ్రీనివాస్, భీమ్ రాజ్, నవీన్, విజయ్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో రోడ్డు ఘోర రోడ్డు ప్రమాదం.. స్కూలు బస్సు ఢీకొని వ్యక్తి మృతి

## కెమెరాలో రికార్డు అయిన ప్రమాద దృశ్యాలు, కేసు నమోదు చేసిన పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : నగరంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. రోజుకు సగటున మూడు నుంచి నాలుగు రోడ్డ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరణాలు కూడా నమోదవుతున్నాయి. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 75% ప్రమాదాలు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణ లోపాలు, మూలమలుపుల వద్ద అతివేగం కూడా ప్రమాదాలకు కారణం. పోలీసులు కౌన్సిలింగ్, జరిమానాలు విధిస్తున్న ఇప్పటికీ కొందరు ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదు. తాజాగా మియాపూర్ పరిధిలోని గోపాల నగర్‌లో ఉదయం బ్లడ్ శాంపిల్ తీసుకొని బండిపై ప్రయాణిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్‌ను స్కూల్ బస్సు ఢీకొట్టిన ఘటనలో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.నాగరాజు క్యాలిషియం హాస్పిటల్ లోని ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్నాడు. నాగరాజు ఎప్పటిలానే విధుల్లో భాగంగా బ్లడ్ శాంపిల్స్ తీసుకుని బైక్‌పై వెళ్తుండగా, మియాపూర్ లో గోపాల్ నగర్ వద్ద గ్లోబల్ ఎడ్జ్ స్కూల్‌కు చెందిన బస్సు అతడిని వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టడంతో ఆయన బైక్‌తో సహా కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలవడంతో సంఘటనా స్థలంలోనే నాగరాజు మృతి చెందారు.కెమెరాలో రికార్డు అయిన ప్రమాద దృశ్యాలు : కేసు నమోదు చేసిన పోలీసులుప్రమాద దృశ్యాలు అక్కడ ఉన్న కారులోని డాష్ కెమెరాలో రికార్డు అయ్యాయి.. ఆ వీడియో ఆధారంగా మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# భారతీయ కళలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : భారతీయ కళలు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతీక అని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతి శాఖ సహకారంతో స్టెప్స్ డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో ఫ్యూషన్ పేరిట శాస్త్రీయ సమకాలీన నృత్య వేడుకలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవీన్ మిట్టల్, తెలంగాణ భాష సంస్కృతి శాఖ డైరెక్టర్ డాక్టర్ హరికృష్ణ మామిడి హరికృష్ణ, యూఎస్ రాయబార కార్యాలయంలో కాన్సులర్ చీఫ్ రెబాఖా డ్రామే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురాతన శ్లోకాలలో కళాకారులు భావోద్వేగాలతో అద్భుతంగా





ప్రదర్శించాలని కొనియాడారు. భారతీయ సంప్రదాయాలను పాశ్చాత్య రూపాల ద్వారా చక్కదనాన్ని తెలిపారని వివరించారు. ఈ సందర్భంగా స్టెప్స్ డాన్స్ స్టూడియో వ్యవస్థాపకుడు కళాత్మక డైరెక్టర్ పృథ్వీరాజ్ రామస్వామిని అభినందించారు. కళాకారులు ప్రదర్శించిన పేరిణి, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి


## –కొడుకు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సామాగ్రి అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 1) ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈవో లక్ష్మణ్, దాత నరేందర్(రిపోర్టర్) అన్నారు. శుక్రవారం నరేందర్ కుమారుడు అయాన్‌సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 50మంది విద్యార్థులకు పైగా నోటు బుక్స్, పెన్నులు, ఐడీకార్డు, ప్రభుత్వ పాఠశాల లోగో బెల్టులు ఎంఈవో లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానంలో భాగంగా పే బ్యాక్ సొసైటి నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల విద్యకై ఈ కార్యక్రమం చేశామన్నారు. తమ కుమారుడు అయాన్ సిద్ధార్థ్‌ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తోటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఈవో లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నరేందర్‌ను అభినందించారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణ, ఉపాధ్యాయురాలు కవిత, నాగర్‌గూడ మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, విలేజ్ సెక్రటరీ అజీమ్, వెంకటేష్, ముక్తార్ విఠల్‌గౌడ్, మహ్మద్ అబేద్ సలీం, మనీషా తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు వినతిపత్రం అందజేత

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 01) :గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న సమావేశంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్యమకారుల పట్ల సానుకూలంగా స్పందించి తమ బృందాన్ని స్వయంగా తీసుకెళ్లి మీనాక్షి నటరాజన్ ను పరిచయం చేశారని, ఉద్యమకారుల సమస్యలను చెప్పుకోవడానికి ఎంతగానో సహకరించిన మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రామ్ ముదిరాజ్ ,



తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు అందేకర్ బాబూలాల్, జ్ఞానటి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ శంకర్ కుమార్ నాయక్ కి శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01):నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడుతో పాటు పలువురు నాయకులు కలిసి నూతనంగా మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో సీఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పోలీస్ స్టేషన్ సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శంకర్ కుమార్ నాయక్ ని ఇందిరమ్మ హౌసెస్ కోఆర్డినేటర్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సలహాదారులు అధ్యక్షులు రమేష్ కార్యదర్శి తిరుపతయ్య బాలు గిరి నరసింహారావు ప్రసాద్ నాగరాజు సతీష్ విష్ణు సభ్యులు సీఐ శంకర్ కుమార్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాసరి బావమ్మ చిత్రపటానికి సిఐటియు ఘనంగా నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01):మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో దాసరి బావమ్మ గుండె పోటు తో మరణించడం జరిగింది.ఆమె చిత్రపటానికి సిఐటియు బాలాపూర్ మండల కమిటీ తర్పున పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. దాసరి బావమ్మ వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుబూతిని కమిటీ సభ్యులు కలిసి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బాలాపూర్ మండల అద్యక్షుడు దాసరి బాబు ,వెంకట రామి రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ అద్యక్షుడు యాదగిరి,శ్రీధర్ , నర్సింహ, బి. బావమ్మ , బి. కమలమ్మ, లలిత , అంజూర, బరతమ్మ, బి. రవి సూపర్‌వైజర్ బాలకృష్ణ,రాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు



కందుకూరు,మేజర్‌న్యూస్ (ఆగస్టు 01): కందుకూరు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో ఖాళీగాఉన్న సీట్లకోసం స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహించబడుతుందని ప్రిన్సిపల్ విష్ణుప్రియ తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపల్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ..ఇంటర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంఈసీలో 20 సీట్లు,పాఠశాల 6వ తరగతిలో 8 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి, అర్హులైన విద్యార్థులు 4వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు నేదునూరు పాఠశాలకు వచ్చి ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు.

## నూతన సీఐ కి రాఘవేందర్ రెడ్డి ఘన సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పదవి బాధ్యతలు స్వీకరించిన శంకర్ నాయక్ ని ఏ ఐ సి సి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు సామ బాస్కర్ రెడ్డి మలిదశ ఉద్యమకారులు కొవ్వూరు రాకేష్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.